# 58వ పుష్పము

## 58. ఓం శ్రీ సాయి - అవరూప శక్తియే నమః

1) నామ పారాయణ ప్రియుడు

అపరూపం అంటే ఆనందము, ఆశ్చర్యము, అరుదు, సాటిలేనిదే అపరూపం. అనుపమ అని కూడా అంటారు. అటువంటి శక్తులు కలవారు శ్రీ స్వామి. అటువంటి శక్తులు ఇంక ఎవ్వరిలోను కానరావు. తన షిర్డీబాబా అవ తారముతో “నేను మహాలక్ష్మిని, పాండురంగడుని, దత్తాత్రేయుడను, గణపతిని, శ్రీకృష్ణుడను, లోకాలు అన్నీ నాలోనే యున్నాయి. నాకు ఆకారము లేదు, నేను లేని చోటులేదు. మీ కన్నులకు కనబడుతున్నదంతా - లోక మంతా నా స్వరూపమే” అని ప్రకటించారు. స్వామి షిర్డీ బాబా అవతారమని అందరకు తెలిసినదే. సర్వశక్తి మంతుడు అందరికీ ఆశ్చర్యము, ఆనందము తన భక్తులకందరకు అందిస్తున్నారు.

శక్తిమతాంశ్రేష్ఠుడు = శక్తిమతాం విరించ్యాదీనామపి శక్తి మత్వాత్ శక్తిమతాం శ్రేష్ఠః = శక్తిగల బ్రహ్మాది దేవతల కంటెను మించిన శక్తిగలవాడు శక్తిమతాం శ్రేష్ఠుడు. అనగా అపరూప శక్తిమంతుడు. అటువంటి సంభ్రమ, ఆశ్చర్య, ఆనందములు కలిగించువాడును, సాటిలేని శక్తిగలవాడును, సర్వము తానే అయిన వాడును, అది మధ్యాంతరములు లేనివాడును, పరమేశ్వరుడును, మూలకారణుడును అయిన సాయీశ్వరునకు నమస్కారము.

2) కవీశ్వరుడైన వాణీ స్వరూపుడు

ప॥ సద్గుణములు, సద్బుద్ధి, సత్యనిరతి
భక్తి, క్రమశిక్షణ, కర్తవ్య పాలనంబు
నేర్పునది విద్య విద్యార్థి నేర్వవలయు ॥

దివ్య వేదాంత దర్శనం (Cont.) :

ఉ॥మం॥ స్వదేహ మరణిం కృత్వా । ప్రణవం చోత్తరారణీ ।
ధ్యాననిర్మథనాభ్యాసా । ద్దేవం పశ్యే నిగూఢవత్ ॥

శ్వే.శ్వ (1-14)

తా॥ శరీరాన్ని క్రింద కట్టెగాను, ప్రణవాన్ని మధించే పై కట్టెగాను చేసికొని ధ్యానమే మధించడంగా అభ్యాసం చేస్తూ, దాగియున్న వస్తువును కనుగొన్నట్లుగా భగవంతుని సాక్షాత్కరించుకోవాలి.

ఉ॥మం॥ తిలేషుతైలం దధినీవసర్పి । రావః స్రోతః స్వరణీషుచాగ్నిః
ఏవమాత్మాత్మని గృహ్యతే । సౌ సత్యేనైవం తపసాయో
నుపశ్యతి ॥ (4-9)

ఉ॥మం॥ సర్వవ్యాపి మాత్మానం । క్షీరే సర్పరివార్పితం ।
ఆత్మవిద్యా తపోమూలం । తద్ బ్రహ్మోపనిషత్ పరం ॥ (1-16)

తా॥ (15-16) నువ్వులలో నూనెలాగా, పెరుగులో వెన్నలాగా, భూగర్భ స్రోతస్సులలో నీటిలాగా, కట్టెలలో నిప్ప లాగా, పరమాత్మ బుద్ధియందు దర్శింపబడుచున్నది. సత్యము, ఆత్మ నిగ్రహము, తపము, ధ్యానములను సాధన ములుగా చేసికొని, పాలలో వెన్నలాగా, సర్వవ్యాపి, ఆత్మజ్ఞానము, ధ్యానములయందే సుప్రతిష్ఠమైనది అయిన పరమాత్మను, తదేక నిష్ఠతో అన్వేషించేవాడు, అజ్ఞానము వినాశకమై ఆ పరబ్రహ్మమే కాగలడు.

3) సకలతత్త్వ బోధకుడు - అధిష్ఠాన దైవము - విఘ్నేశ్వరుడు

"ఆత్మావై పుత్రనామాసి" అనగా తండ్రి ఆత్మయే పుత్ర రూపాన్ని ధరిస్తుందట. ఈశ్వరుని అంశమే, ఈశ్వరుని ఆత్మయే విఘ్నేశ్వరుడుగా అవతరించింది. కనుకనే అతనిని మహత్తర శక్తులకు, గణములకు అధికారుని చేశారు. తెలివితేటలకు పేరు వినాయకుడు. కనుకనే గజ తెలివి అని వాడుక. గజమునకు తెలివితేటలు అపరిమితము. గణపతికిని అట్టి తెలివితేటలు అపరిమితము. కనుక, అతని తలను ఏనుగు తలగా చూపించారు. ఈశ్వరుని "అశ్వేభ్యో నమః" అని పూజిస్తాము. అశ్వః అనగా రేపు అనేది లేదని యర్థము. మానవుడు ఏది సంపాదించు కున్నా రేపటికి, ఎల్లుండికి అని, ముందుకు అని కాలాన్ని ఆధారము చేసుకుంటున్నాడు. కాని ఈశ్వరత్వం ఎప్పటి కప్పడే. భవిష్యత్తు మీ చేతులలో లేదు. నీవు ఆనందంగా యుండుము, అనుభవించు అని దీని అంతరార్థం.

విఘ్నేశ్వరుడు సర్వ గణములకు మార్గదర్శకుడు. విద్యా స్వరూపుడు. సిద్ధి వినాయకుడు, బుద్ధి వినాయ కుడు, మహాకవి, జ్ఞాన స్వరూపుడు, ఒక పంటిని (దంతాన్ని) ఊడబెరికి, దానితో వ్యాసులవారి భారతము వ్రాశాడు. అందుచేత ఏకదంతుడైనాడు. సాత్విక ఆహారం, అన్ని పత్రాల పూజ - ఎక్కువవాసనలు గల, ఎలుక వాహనం, మనలోని మంచిని అర్పించి, అనుగ్రహాన్ని పొందటమే వినాయకచవితి అంతరార్థము.

4) జ్ఞాన స్వరూపుడు - గణపత్యుపనిషత్తు

ఓం నమస్తే గణపతయే। త్వమేవ ప్రత్యక్షం తత్త్వమసి। త్వమేవ కేవలం కర్తాసి। త్వమేవ కేవలం ధర్తాసి। త్వమేవ కేవలం హర్తాసి। త్వమేవ సర్వ ఖల్విదం బ్రహ్మ। త్వం సాక్షాదాత్మసి నిత్యం॥ ఋతుంవచ్మి। సత్యం వచ్మి। అవత్వం మామ్। అవవక్తారం। అవశ్రోతారం। అవానూచాన మవశిష్యం। అవ పురస్తాత్।అవదక్షిణాత్తాత్। అవపశ్చాత్తాత్।అవోత్తరత్తాత్।అవచోర్ధ్వాత్తాత్ । అవ అధరాత్తాత్। సర్వతోమాం పాహి పాహి। సమంతాత్। త్వావాఙ్మయ। త్వచిన్మయ। త్వం ఆనందమయ। స్త్వం బ్రహ్మమయః। త్వం సచ్చితానందా ద్వితీయోసి। త్వం ప్రత్యాక్ష బ్రహ్మాసి। తం విజ్ఞాన మయోసి। సర్వం జగదిదం తత్తో జాయతే। సర్వం జగదిదం తత్వస్తిష్ఠతి। సర్వం జగదిదం త్వయిలయి మేష్యతి। సర్వం జగదిదం త్వయి ప్రత్యేతి। త్వం భూమి రాపోనలోనిలో నభః॥ .త్వం బ్రహ్మత్వం రుద్రత్వం ఇంద్రత్వం అగ్నిత్వం త్వం వాయు త్వం సూర్యత్వం చంద్రమాత్వం బ్రహ్మ భూర్భువ స్సువరావ ఓం॥ ...ఏకదంతాయ విద్మయే। వక్రతుండాయ ధీమహి। తన్నో దంతి ప్రచోదయాత్॥ ఏకదంతం చతుర్హస్తం। ద్దధానం। మూషిక ధ్వజం రక్తం, లంబోదరం, వూర్పసుకర్ణం రక్తవాసనం। రక్త గంధాను లిప్తాంగమ్। రక్త పుష్పై సుర పూజితమ్। .... నమోవ్రాత పతయే। నమో గణపతయే। నమః ప్రథమపతయే, నమస్తే లంబోదరాయ। ఏకదంతాయ। విఘ్నవినాశినే। శివ సుతాయ। వరదమూర్తయే నమో నమః॥

తాత్పర్యము సులభము.

5) ప్రేమ స్వరూపుడు - క్షమాపుష్పం

"గుణ పుష్పాలలో ఇది యొకటి. క్షమ గౌరవాన్ని పెంచి, మానసికత్వానికి విలువలు ఇచ్చి, దివ్యత్వాన్ని ఆవిర్భ వింపచేసే అత్యవసరమగు దివ్యపుష్పం. వర్ణలను, నిందలను లెక్క చేయక, క్రుంగక, దూషణ భూషణాలను లెక్క చేయక, వాటిని గాలి తరంగాలుగా తలంచి, లోకములోని ప్రతి వస్తువు, ప్రతి వ్యక్తి తనవాడేనని ఎంచడం ద్వారా క్షమను పెంచుకోవాలి" (స్వామి).

దివ్యలీల : భక్తురాలు నాగమణి మెడలోయున్న తాయత్తు అదృశ్యమయింది. స్వామి మైసూరునుండి తిరిగి వచ్చి ఫోను చేశారు నాగమణికి. పోయిన తాయత్తు తన వద్దకు వచ్చిందని. ఆ తాయిత్తు మెడలో వుంటే, అర్ధరాత్రి కూడా నిర్భయంగా తిరగవచ్చు. కాని, అట్లా నాగమణి తాయత్తు వుందిగదాయని తిరుగుతోంది. స్వామికి అది

ఇష్టము లేదు. అర్థరాత్రి తిరగను అని మాట ఇచ్చిన తరువాత స్వామి తాయత్తును నాగమణికి ఇచ్చి వేశారు.

దివ్య చికిత్స : పాణి, ఆయన భార్య అమెరికాలో డాక్టర్లుగా పని చేస్తున్నారు. భార్యకు కీళ్ళవాతము వచ్చింది. అమెరికను వైద్యం అంతా పూర్తి అయింది. పుట్టపర్తికి వచ్చారు. స్వామి విభూతి సృష్టించి ఇచ్చి, మందులాగా వాడమన్నారు. కీళ్ల నొప్పులు పూర్తిగా తగ్గిపోయినాయి. స్వామి అనుజ్ఞ తీసుకొని, అమెరికాకు వెళ్లి ఉద్యోగంలో చేరారు.

6) సర్వజన ప్రియుడు - స్వామిలో క్రీస్తు దర్శనం (రాన్‌లయింగ్)

సత్యసాయిబాబా నమ్మటానికి వీలులేని మాటలు పలికారు. (1) నా శక్తిని ఎవ్వరు కొలవలేరు. (2) మీరు నన్ను నెంత గట్టిగా పరీక్ష చేసినా తెలుసుకోలేరు. (3) నా సత్యాన్ని ఎవ్వరూ అర్థం చేసుకోలేరు. అది అంతులేనిది. (4) నన్ను ఏ పనిముట్టుతోను కొలవలేరు. (5) నాకు తెలియనిది లేదు. (6) నేను పరిష్కారము చెయ్యలేని సమస్య లేదు. (7) నా పరిపూర్ణతకు అంతులేదు. నేను పరిపూర్ణుడను.

40 సంవత్సరములో 5 కోట్లమంది భక్తులు ఇండియాలో యున్నారు. విదేశాలో 3000 సాయి సంస్థలు వున్నాయి (1980 సంవత్సరము నాటికి). స్వామి తనను గురించి ప్రకటనలు ఒప్పకోరు. అక్కరలేదు. సాయి కేంద్రాలున్నాయి. పాశ్చాత్య దేశాలలో పోపును గురించి తెలుసుకున్నవారికన్నా, స్వామిని గురించి భారతదేశంలో తెలుసుకున్న వారు ఎక్కువ. ఒకప్పడు స్వామి పల్లెటూరి పిల్లవాడు. ఇప్పడు ప్రపంచంలో నలుదిశలనుండి వచ్చి, బాబాను దర్శిస్తూ వుంటారు. ఇప్పడు పుట్టపర్తి ఖ్యాతి పొందినది. వేదాంతులు, పార్లమెంటు సభ్యులు, విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులు, అజ్ఞానులు, జ్ఞానులు, భాగ్యవంతులు, బీదవారు అన్ని జాతులవారు అన్ని మతాలవారు ప్రపంచ వ్యాప్తంగా స్వామిని దర్శించి పోతూ వుంటారు. ఇది మహత్యం కాకుంటె, ఇంక ఏది గొప్ప మహత్యం?

7) స్తుతి ప్రియుడు - దివ్యభజన - సంకీర్తన

జానకి జీవనరామ । రఘువీర ।<br>
జయ భువనేశ్వర । రాఘవ సుందర । ॥జా॥<br>
రవికుల మండన । అసురనిఖండన ।<br>
అలక నిరంజన । రా ...... మా ।<br>
జయ భువనేశ్వర । రాఘవ సుందర । ॥జా॥

దివ్య కర్మయోగము (Cont.) : ఇంక కర్మ బంధమునుండి ఎట్లా విడిపడడం? కర్మమే ఆరాధనము, యజ్ఞము, పరమేశ్వర ప్రీత్యర్థము అనుష్టింపబడిన కర్మలు, ఈ లోకమును బంధించవు. ఇతర కర్మలు బంధిస్తాయి. నకర్మలిప్యతే నరోః (ఈ. ఉ-2) "యజ్ఞోవైవిష్ణుః" (తై.బ్రా. 1-7-4) = యజ్ఞమే విష్ణువు లేక ఈశ్వరుడు అందుచేత మనము భగవంతుని ఉద్దేశించి, అనాసక్తలమై కర్మముల నాచరించాలి. ప్రతివారు ఈశ్వరునిచే ప్రవర్తితమైన కర్మ చక్రమును అనుసరించాలి. అట్లు అనుసరింపకుండా వుండువాడు ఇంద్రియాసక్తుడు, పాపి. అతని జీవితము వ్యర్థము. అజ్ఞానులు విషయ వాంఛలయందు ఆసక్తులై, కర్మలు చేస్తారు. జ్ఞానులు అనాసక్తులై, లోక శిక్షార్థము కర్మలు చేస్తారు. ఇంద్రియములకు విషయాలు అనుకూలముగా వుంటే ఆసక్తి, ప్రతికూలంగా యుంటే ద్వేషము వుంటుంది. అందుచే ఇంద్రియములకు వశము కావద్దని శాస్త్రము చెప్పతుంది.

8) వేదాంతవేద్యుడు - "పరమహంసోపనిషత్తు"

ఉ॥మం॥ యోయం పరమహంస మార్గో లోకే దుర్లభతరోనతు.....<br>
...... కోయం ముఖ్య ఇతిచయదయం ముఖ్యేః ॥

తా॥ ఎయ్యది ఈ పరమహంస మార్గము కలదో, అయ్యది లోకమునందు దుర్లభతరము, బాహుళ్యము

కాదు. ఉన్నను అతడు నిత్య పూతస్తుడు. అతడే వేద పురుషుడు. ఇట్లని విద్వాంసులు తలుస్తున్నారు. మహాపురుషుడును అతడే. ఏ చిత్తము గలదో, అయ్యది ఎల్లప్పుడును నాయందే (పరమేశ్వరుడు నారదునికి చెప్పుతున్నాడు) వుంటుంది. అనగా ఇతడే నేనైతినని ఆత్మైక్య భావన కలిగియుండును. అందువలన నేనున్నూ ఆ వేదపురుషుని యందే యుంటున్నాను. ఈ పరమహంస తనయొక్క పుత్రులు, మిత్రులు, భార్యలు, బంధువులు మున్నగువారిని శిఖా, యజ్ఞోపవీతములను, ఉపనిషద్విహీనమగు, మంత్ర బ్రాహ్మణాత్మ రూప, వేదాధ్యయనముల, దశకాలాదికమును, సంధ్యా వందన, అగ్నిహోత్రాది కర్మలను వదలి, బ్రహ్మాండమును వదలి, కౌపీనమును, దండమును, కాషాయ వస్త్రమును, స్వశరీర భోగమునందును, జననము యొక్క ఉపకారార్ధము గ్రహింపవలయును ఈ కౌపీనాది పరిగ్రహము ముఖ్యమైనది కాదు. ముఖ్యమైనది ఎయ్యది అనగా చెయ్యవలసిన  కర్తవ్యము ముఖ్యమైనది.

**ఓం తత్సత్**